ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 15-7-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బనకచర్లతో సహా పలు అంశాలపై చర్చించడానికి ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం రేపు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరుగుతుంది.

2. కేంద్ర రోడ్డు రవాణా , రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్రా ఈరోజు, రేపు ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటిస్తారు.

3. తెలంగాణా పాలిసెట్ 2025 తొలి దశ అడ్మిషన్లలో 18 వేల 984 సీట్లు భర్తీ అయ్యాయని టిజి పాలిసెట్ కన్వీనర్ తెలిపారు.

4. నల్లగొండలో ఈరోజు నుంచి 3 రోజుల పాటు తెలంగాణ రాష్ట్రస్థాయి నాటకోత్సవాలు జరుగుతాయి.

**CM s MEET:**

బనకచర్లతో సహా పలు నీటి పారుదల అంశాలపై చర్చించడానికి ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం రేపు దేశ రాజధాని న్యూఢిల్లీలో జరుగుతుంది. రేపు మధ్యాహ్నం న్యూఢిల్లీలోని జలశక్తి ప్రధాన కార్యాలయం శ్రమశక్తి భవన్ లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ సమక్షంలో ఈ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరవుతారు.

ఇదిలా ఉండగా , తెలంగాణాలోని ప్రాజెక్టులకు పెండింగ్ లో ఉన్న నీటి కేటాయింపులు , అనుమతుల మంజూరుకు చొరవ చూపాలని కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ కు నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే లేఖ రాశారు.

డెస్క్

**Union Minister Tour (H)**

కేంద్ర రోడ్డు రవాణా, రహదారులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి హర్ష మల్హోత్రా, ఆసిఫాబాద్ జిల్లాలో ఈ రోజు , రేపు రెండు రోజులపాటు పర్యటిస్తారని జిల్లా రెవెన్యూ అధికారి లోకేశ్వర్ రావు తెలిపారు. మంత్రి ఈ సాయంత్రం ఆసిఫాబాద్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి నమూనా ఇందిరమ్మ ఇంటిని పరిశీలిస్తారు.లబ్ధిదారులతో ముచ్చటిస్తారు. జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అధికారులు , తిర్యాణి మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. రేపు ఉదయం సుంగాపూర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించి ప్రధానమంత్రి జన్ మన్ పనులను పరిశీలిస్తారు. జనకాపూర్ ఆదర్శ అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలతో మాట్లాడి పిల్లల పుస్తకాన్ని ఆవిష్కరిస్తారు. రేపు మధ్యాహ్నం వాంకిడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ప్రజలతో ముచ్చటిస్తారు. పలు సంక్షేమ కార్యక్రమాలలో పాల్గొంటారు.

-పిటిసి, ఆసిఫాబాద్

**POLYCET**

తెలంగాణా పాలిసెట్ 2025 తొలి దశ అడ్మిషన్లలో 18 వేల 984 సీట్లు భర్తీ అయ్యాయని , పది వేల పన్నెండు సీట్లు ఖాళీగా ఉన్నాయని టిజి పాలిసెట్ కన్వీనర్ తెలిపారు. EWS కోటా కింద 713 సీట్లు భర్తీ చేసినట్టు తెలిపారు. NCC, స్పోర్ట్స్ కోటా కింద సీట్ల కేటాయింపు తుది దశ కౌన్సిలింగ్ లో చేపడతామని కన్వీనర్ పేర్కొన్నారు.

-ప్రెస్ నోట్

**BANDI SANJAY -BICYCLE;**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు పర్యటిస్తారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుకునే బాల , బాలికలకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి మంత్రి శ్రీకారం చుడతారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా , ఎస్పీ మహేష్ బి గితే ఉన్నతాధికారులు పాల్గొంటారు.

--PTC , Rajanna sirisilla

TIGER: MHBNR

పాలమూరు జిల్లా పాలమూరు టీడీగుట్ట అటవీ ప్రాంతంలో రెండు చిరుతలు తిరుగుతున్నట్టు స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పోలీసులు , అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతానికి వెళ్ళి పరిశీలించారు. చిరుతలను పట్టుకునేందుకు అడవిలో బోను ఏర్పాటు చేశామని జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు. వీటి కదలికలను తెలుసుకునేందుకు 5 సీసీ కెమ zరాలను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. డ్రోన్ విజువల్స్ తో అడవిని జల్లెడ పడుతున్నామని , అయినా చిరుతల సంచారం కనిపించలేదన్నారు. అడవికి సమీపంలో ఉండే వీరన్నపేట , టీడీగుట్ట ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఆందోళన చెందవద్దని ప్రజలకు ఆయన సూచించారు.

(BYTE - జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ)

--పిటిసి, మహబూబ్ నగర్

BREAK

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

రాజన్న సిరిసిల్ల- ప్రభుత్వ పథకాలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు పథకాలు పేద , మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని, రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన లబ్ధిదారు చంద్రిగిరి రామచంద్రం చెప్పారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ఉచిత రేషన్ బియ్యం అందుకుంటున్నామని చెప్పారు.

(SOUND BYTE- లబ్ధిదారు చంద్రిగిరి రామచంద్రం)

పిటిసి, రాజన్న సిరిసిల్ల

నాటకోత్సవాలు :

నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈరోజు నుంచి 3రోజుల పాటు తెలంగాణ రాష్ట్రస్థాయి నాటకోత్సవాలు జరుగుతాయి. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ , తెలంగాణ చలనచిత్ర టీవీ , నాటక రంగ అభివృద్ధి సంస్థ కోమలి కళా సంస్థల సౌజన్యంతో ఈ నాటకోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సాయంత్రం నల్లగొండ చిన వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగే రాష్ట్ర స్థాయి నాటకోత్సవాలకు , రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి , జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి లు ముఖ్య అతిథులుగా హాజరౌతారని కోమలి కళా సంస్థ ప్రధాన కార్యదర్శి ఎంఎల్ నరసింహారావు తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే నాటకోత్సవాలలో జిల్లా వ్యాప్తంగా ఉండే కళాకారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

--పిటిసి, నల్లగొండ

బంజారా పండగ:

కరీంనగర్ లోని పద్మానగర్ బైపాస్ చౌరస్తా -కట్టరాంపూర్ లో జరిగే బంజారాల తొలి పండుగ, శీత్లా భవానీ ఉత్సవాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ మధ్యాహ్నం హాజరవుతారు.

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట , వీర్నపల్లి, కోనరావుపేట, వేములవాడ రూరల్ చందుర్తి, రుద్రంగి మండలం లోని గిరిజన తండాలలో కూడా శీత్ల భవానీ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

-పిటిసి, కరీంనగర్, పిటిసి, రాజన్న సిరిసిల్ల

కామారెడ్డి - వనమహోత్సవం

కామారెడ్డిలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో వన మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ , ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , తదితరులు పాల్గొన్నారు.

పిటిసి, కామారెడ్డి

**వనమహోత్సవం –మల్లురవి**

వన మహోత్సవంలో అందరూ పాల్గొనాలని నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి పిలుపునిచ్చారు. తాడూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో తెలంగాణ వన మహోత్సవంలో భాగంగా ఈరోజునాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి , స్థానిక శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి , జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ , కేజీబీవీ విద్యార్థినీలతో కలిసి మొక్కలు నాటారు.

--పిటిసి, నాగర్ కర్నూలు

**WARANGAL-SARVEKSHAN**

స్వచ్ఛ సర్వేక్షన్ 2024 పోటీలలో భాగంగా , లక్షకు పైబడి జనాభా ఉన్న నగరాలలో గ్రేటర్ వరంగల్ 84వ స్థానాన్ని దక్కించుకున్నట్టు సమాచారం అందుకుంది. గతేడాది 101వ ర్యాంకుతో పోలిస్తే ఈ సంవత్సరం మెరుగైన ర్యాంకును సంపాదించింది.

--- వరంగల్ జిల్లా పి టి సి

**WANAPARTHI - AI**

పాఠశాల దశ నుండే కృత్రిమ మేధస్సు పై విద్యార్థులకు శిక్షణ ఇవ్వాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఉపాధ్యాయులకు సూచించారు.     ఈ ఉదయం కొత్తకోట మున్సిపాలిటీలోనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల , పెద్దమందడి మండలంలోని మనిగిల్ల గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. అక్కడ విద్యార్థులకు బోధిస్తున్న కృత్రిమ మేధస్సు శిక్షణ తరగతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.   కొత్తగా నిర్మిస్తున్న పాఠశాల అదనపు గదుల భవన నిర్మాణ పనులను పరిశీలించారు.

-పిటిసి, వనపర్తి

**AADIWASI RIGHTS:**

ఆసిఫాబాద్ జిల్లా అటవీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీల అస్తిత్వాన్ని దెబ్బతీసే విధంగా ఉన్న జీవో నెంబర్ 49 ను రద్దు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు కోవా విజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.. ఆదివాసి జెఎసి పిలుపు మేరకు జిల్లాలోని అన్ని అటవీ కార్యాలయాలు , తహసిల్దార్ కార్యాలయాల ఎదుట ఆదివాసీలు, ఈరోజు నిరసన తెలిపి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు.

-పిటిసి, ఆసిఫాబాద్

**AWARDS:**

జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం ఆసిఫాబాద్ జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఆన్ లైన్ విధానంలో దరఖాస్తు చేసుకొనే గడువును ఈనెల 17 వరకు పెంచినట్లు జిల్లా విద్యాధికారి యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 2025 సంవత్సరానికి గాను కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో ఉత్తమ పురస్కారం ఇస్తారని చెప్పారు.

--పిటిసి, ఆసిఫాబాద్

**అగ్నిప్రమాదం:**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి –చిట్యాల ప్రధాన రహదారిపై నాతల్లగూడెం –అక్కంపల్లి మధ్య వలిగొండ వైపు వెళ్తున్న ఓ లారీలో ఈ ఉదయం , అకస్మాత్తుగా మంటలు ఉదయం చెలరేగాయి. వెంటనే డ్రైవర్, క్లీనర్ అప్రమత్తమై లారిని ఆపి దానినుంచి కిందికి దిగిపోయారు. మంటలు భారీగా ఎగిసిపడటంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్ ను నియంత్రించేందుకు చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

--పిటిసి, యాదాద్రి భువనగిరి

CLOSING

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.